

# జీపు కదిలిపోయింది

ఉషారాణి భాటియా

చుట్టూ చిరువెలుతుర దుమ్ము కళ్ళు మసకబారిపోతున్నాయి. దూరాన అక్కడక్కడా గుబురుచెట్లు తప్ప మనుష్య సంచారం ఎక్కడా లేదు. ఓవక్క కీచురాళ్ళ కుక్క మొరగటం — ఆ నిశ్శబ్దంలో స్పష్టంగా వినిపిస్తున్నాయి.

ఉండిఉండి సీటుపైకి ఎత్తివేస్తోంది. టైరు కింద రాళ్ళు కంకర మంటున్నాయి దీపాలు పెట్టే వేళయిందేమో. జీపు వేగం హెచ్చించాడు డ్రైవరు. కుదుపు ఎక్కువయింది. కుదిపేశో సీటుని గట్టిగా అదిమి పట్టుకుంది మణాళ.

"కాస చూసి వెళ్ళు నాయనా! మరీ పేగులు పైకి వచ్చేట్లున్నాయి" అన్నది ప్రక్కనే కూర్చున్న డ్రైవరుతో.

> వెంకయ్య— ఏమిటి రామయ్యా! అలా దిగాలుపడి కూర్చున్నావ్.
>
> రామయ్య— ఏం చేయమంటావయ్యా పుట్టిన పిల్లలు పుట్టినట్లు పిట్టల్లాగ రాలిపోతున్నారు.
>
> వెంకయ్య— అయితే ఒకపని చెయ్యి. ఎం(డిన్ [illegible] కాలం ఒక బొన్సు తెచ్చి నాలుగుగాలన్ల నీళ్ళలో కలిపి తల్లి మీద జల్లు...

"ఇంకా చాలా దూరం వెళ్ళాలంట మ్మా! చీకటిపడితే మరి దారి కనపడదు. దారిలో ఎక్కడైనా ఆగాము గుర్రాలు నీళ్ళు కూడా తాగలేవు."

అన్నాడతను.

సుజాతకి ఒళ్ళంతా బిగుసుకున్నట్లుంది. డ్రైవర్ని మాటాడిస్తే, ఇంకా ఏం వినవలసి వస్తుందోనని, తలపక్కకి తిప్పి, బైటికి చూడటం మొదలెట్టింది.

ఆమె మనసుకి ఊరటనీ, చల్లదనాన్నీ కలిగించె దృశ్యాలేం లేవు బయట. కటిక చీకటి. దూరాన మిణుకు మిణుకు మంటూ లాంతర్ల వెలుగు— చెవుల గింగిర్లెత్తించే జీపు యింజను హోరు— ఆమె తల వెనక్కివాల్చి కళ్ళుమూసుకుంది.

• • •

"అమ్మగారూ! లేవండి! నమస్కారము, ఈ వసతికి మీ రాయితాలు చూపిం తండి."

సుజాత ఉలిక్కిపడట్లు కళ్ళు తెరిచింది ఆమె ముఖం మీద లాంతరు వెలుగు పడుతోంది. అరడుగుల ఎత్తు 'బుర్ర మీసాలు' తెల్లని తలపాగా— ఆ చీకట్లో లాంతరు పట్టుకున్న వ్యక్తి కళ్ళు మరింతగా మెరుస్తున్నాయి. సుజాత సర్దుకుని, తన [illegible] పైకి తీసింది.

"ఇందులోనే కూర్చుమంటండీ, తపాకు." అంటూ బంట్రోతు వెనక్కి తిరిగాడు.

పెద్ద ఇనపగేటు. దానిమీద బరువుగా తాళం, కిర్రుమని శబ్దంచేస్తూ, అతను తాళం తీశాడు. కానీ లోపలికి వెళుతూనే, గేటు లోపల్నుంచి గడియపెట్టాడు.

సుజాత కాస్సేపు బిక్కగా జీపులో కూర్చుంది. కానీ ఆగేటువెనక చూస్తున్న కొద్దీ ఆమె కుతూహలం ఎక్కువయింది. తలవెళ్ళి దాన్ని పరీక్షగా చూడసాగింది. ఆగేటులోంచి ఎంతదూరం లోపలికి వెళితే, ఇల్లు లాంటిది వస్తుందో ఊహించటం కష్టం.

డ్రైవరు జీపులో కాళ్ళుచాపి కునుకు తీస్తున్నాడు. సుజాత టార్చి వేసుకుని, తనచేతి గడియారం చూసుకుంది. తొమ్మిది కావస్తోంది. దాహం వేస్తోంది. ఆకలిగా కూడా వుంది. ఆలోచిస్తూ ఆ పక్కన సిమెంటు చప్టామీద కూర్చుంది.

దూరంగా ఏవో గొంతుకలు వినిపిస్తున్నాయి. గడియతీసిన శబ్దం. ఇద్దరు వ్యక్తులు బైటికి వచ్చారు.

"నమస్కారము నన్ను రంగమ్మ అంటారు" అంటూ ఓ నడివయస్కురాలు సుజాతకి తన్ను తాను పరిచయం చేసుకుంది. పక్కనే ఓ ముసలాయన, గుమస్తాలా వున్నాడు.

"ఈవేళప్పుడు పంతులుగారు ఎవర్నీ చూడరు రేపు ఉదయమే ఆయన్ని కలుద్దురుగాని, అలా అని ఆయన చెప్పమన్నారు. ఈ పూటకి నా ఆతిథ్యం స్వీకరించండి!" అందామె.

సుజాత తెల్లబోయింది. నిరాశతో మనసు విరిగింది.

"నేను చాలా దూరంనుంచి వస్తున్నాను. వెంటనే తిరిగి వెళ్ళాలి కూడా."

అన్నది నిరుత్సాహంగా.

బంట్రోతు గేటుకి తాళం వేస్తున్నాడు. సుజాత చేసేది లేక, వెనక్కి తిరిగింది. జీపులోంచి తన సామాను తీసుకుని, డ్రైవరు చేతిలో డబ్బులు పెట్టింది.

జీపు కదిలింది. రంగమ్మ సుజాత చేతిలో పెట్టె అందుకుంది. సుజాత చేతి రుమాలుతో ముఖం తుడుచుకుంటూ, పక్కనే నడుస్తున్న రంగమ్మ వంక పరీక్షగా చూసింది. మౌనంగా నడుస్తోందామె.

• • •

చిన్న పెంకుటిల్లయినా, శుభ్రంగా, వెలుగ్గా వుంది రంగమ్మ యిల్లు. ఆమె ఆతిథ్యమూ, ఆప్యాయంతో మిళితమై వుంది.

ఆ మర్నాడు తెల్లారుతూనే, రంగమ్మ సుజాతని లేపింది. స్నానం అదీ ముగించి ఫలహారం చేసేసరికి, సుజాత తయారయిపోయింది. రంగమ్మ యింటినుంచి సరిగ్గా ఫర్లాంగు దూరం నడవవలసి వుంది.

వీధిలోకి రాంగానే, ఆ పరిసరప్రాంతాలు, సుజాతని విలవెత్తేశాయి. ఉదయపు ఎండలో, పచ్చని పొలాలు, చెట్లు మెరుస్తున్నాయి. చెంపలకి చల్లగా గాలి సోకుతోంది. దూరాన, పల్లెస్త్రీలు కడవలతో వయ్యారంగా నీళ్ళు తోడుతున్నారు.

"అంతా ఎడారి జీవం లేదంటారు మీ రాజస్థాన్‌లో! కానీ ఎంత బాగుంది!" అన్నది సుజాత పక్కన నడుస్తున్న రంగమ్మతో,

"అబ్బే! ఇదేం చూశారు! [illegible] ఈ ప్రాంతాల అందాలు చూడాలంటే ఉదయపూర్! జయపూర్ లాటి చోట్లకి వెళ్ళాలండీ! ఆ కొండలు, కోటలు, సెలయేళ్ళు— మళ్ళీ వెనక్కి తిరిగి వెళ్ళాలనిపించదు.........ఇక్కడ్నుంచి వెళ్ళి అవన్నీ చూడరామీరు!"

"ఉహూ నాపనిమీద వచ్చాను. వెంటనే తిరిగి వెళ్ళిపోవాలి. ఏ క్షణంవల్లో నా అయినా, పిల్లలూ, అంతా వస్తాము."

సుజాత ముఖంలో మొదటిసారిగా చిరునవ్వు వెలిసింది."

రంగమ్మ ఆమెవైపు అదోలా చూసింది.

• • •

అది ఒక విశాలమైన గది పెద్దబల్ల, టెలిఫోను. దానికెదురుగా కుర్చీలో దిన పత్రిక చేతిలో పట్టుకు కూర్చున్నాడు ఓ వ్యక్తి వయసు దాదాపు అరవై వుంటుంది నల్లగా, పొడుగ్గా. తెల్లని జుత్తుని దాచిన గాంధీటోపీతో—తన వూహకి పూర్తి వ్యతిరేకంగా వున్నాడనుకుంది సుజాత.

"చెప్పండి మీకు నేను ఏం సహాయం చేయగలను"

సుజాత తన పర్సులో విజిటింగ్ కార్డుకోసం వెతుకుతోంది,

"రాత్రి చూశాను."

అన్నాడతను ఆ కంఠం ఏదో ముభావంగా తోచింది ఆమెకి.

"నేను ఒక వారపత్రిక తరపున వచ్చాను మా పత్రికలో కొన్ని కొత్త శీర్షికలు ప్రారంభించాము ఈ సందర్భంగా మీ సంస్థని గురించి రాయాలని మా వుద్దేశం మా సంపాదకులనుంచి మీకు ఈ లేఖ తెచ్చాను. మా పత్రిక నమూనా కూడా చూడండి."

అంటూ సుజాత అతనికి ఓ ఉత్తరం అందించింది.

"పత్రికల్లో రాయవలసిన సంస్థ కాదే మాది!" అంటూ ఉత్తరం తిరిగి ఇచ్చాడతను.

"క్షమించాలి ఊర్లూ పేర్లూ ఇవ్వము మీ సంస్థయొక్క ఉద్దేశాలూ, ఎలా నడుపుతున్నదీ. ప్రజానీకానికి ఎంత సేవ చేస్తున్నదీ తెలుపుతాము."

"క్షమించాలి మాకు ప్రచారం అవసరం లేదు, దానికి దూరంగా వుండేందుకే ఇక్కడికి వచ్చింది."

"మీకు అవసరం లేకపోవచ్చు. కానీ మాకు తెలియాలి ఇటువంటి ఉత్తమ సంస్థలవల్ల సహాయం పొందాలంటే ఎలా అందుకనే మా పత్రిక ద్వారా.........."

సుజాత మాట పూర్తిచేయకముందే అతను సొరుగులోంచి కొన్ని కాయితాలు తీసి, ఆమెకిచ్చాడు

"ఇవి చూసుకోండి, అన్నీ తెలుస్తాయి."

"చాలా థ్యాంక్సు ఇవి చదువుతాను కోండి కానీ, నన్ను మీ సంస్థని ఒకమాటు చూడనిస్తే, ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలు స్వయంగా చూసి రాయగలుగుతాను. అందుకే ఇంతదూరం వచ్చింది."

"ఎంత పొరపాటు చేశారు! కాలం,


జ్ఞాపకముంచుకొనండి! ★ బంగారు కవరింగ్ చేసినవి
అందమైనవి, నాణ్యత కలిగినవి




రాజా బ్రాండ్
ఆభరణాలే!!
అందరికీ అందుబాటైన
ధరలలో వివిధరకముల
'రాజాగోల్డు'
ఆభరణములు
వివాహాది
శుభసమయములకు
రోజూ ధరించుటకు
మిక్కిలి అనువైనవి

సేల్సు బ్రాంచీలు: గవర్నరుపేట, విజయవాడ-2—మెయిన్ బజారు, ఏలూరు — చిక్కడపల్లి, హైదరాబాద్-20

"డబ్బు వృథాచేశారు, నాకు ముందుగా జాబురాసి వుండవలసింది" అతను అగాడు. "మీకు తెలియదేమో? మా సంస్థలోకి పైవాళ్ళెవరనీ రానీయము మా సంస్థని గురించి వరదాగా ఓ కథ రాద్దామని వచ్చివుంటే, అవివేకమే."

సుజాత తెల్లబోతూ అతనివంక చూసింది.

అతని ముఖం రంగులు మార్చుకుంది కుర్చీలోంచి లేచి, పచార్లు చేయసాగాడు.

"మా రక్షణకోసం వచ్చిన స్త్రీలని మేము ఎవరికంటా పడనీయము. వెలుగులోకి వాళ్ళెవరో తెలిసి ప్రచారం జరిగితే యిక వారికి పునర్జన్మ ఏది? మా రక్షణకి అర్థం వుండదే? వారికి ధైర్యమూ, ఆరోగ్యమూ, శాంతినీ ఇచ్చే తాత్కాలిక గృహం మటుకే అది తరువాత వాళ్ళు మళ్ళీ బాహ్య ప్రపంచంలో అడుగుపెట్టి వారివారి జీవితాల్ని చక్కదిద్దుకుంటారు. వారికి ఆ అవకాశం కలిగించేందుకే ఇలా దూరంగా వుంచటం."

ఇక వారి ఊరూ, పేరూ మచ్చుకి కూడా తెలియనియ్యము, మిరు నమ్ముతారో లేదో సొంతవాళ్ళు చివరికి తల్లితండ్రులు వచ్చినా వారిని చూపించము"

"మరి వాళ్ళు ఇక్కడికెలా వస్తారు?"

"కాలం, కర్మం తోడుకురాగా ఈ వాకిట వచ్చి వాలుతారు. కొందర్ని స్నేహితులు దింపుతారు, కొందరికి ఉదార హృదయులు సలహా యిచ్చి పంపుతారు వారిని ప్రశ్నలవే వేసి మేము బాధించము, ఆహారము, వస్త్రాలు ఇచ్చి, పాపల్ని చేతుల్లోకి తీసుకునేంత వరకూ కాపాడుతాము తరువాత వారి ఇష్టానుసారం వెళ్ళిపోతారు."

"ఆ పాపల్ని ఏం చేస్తారు?"

"వాళ్ళు మా దగ్గిరే వుంటారు. తల్లులకి ఆసక్తివుంటె, జీవనోపాధికి కావలసిన వృత్తులు నేర్పుతాము. అలా తర్ఫీదు పొంది. పిల్లల్ని తీసుకుని మరి వెళ్ళిన వాళ్లూ వున్నారు కాని వాళ్ళకి మాకూ మధ్య ఎటువంటి ప్రత్యుత్తరాలూ జరగవు. వాళ్ళు ఇటుపక్కలకి రావటం కూడా జరగదు."

సుజాత నిరుత్సాహంగా అతనివంక చూసింది. లేచి వెళ్ళబోయి. మళ్ళీ ఏదోస్ఫురించినట్లు అతనివంక చూసింది.

"మా పత్రికలో మిగిలిన కాయితాలతో ఒక వ్యాసం రాసానులెండి: కానీ వృత్తిరీత్యా కాక, వ్యక్తిగతంగా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. మీ సంస్థలో ఏ పిల్లతోనైనా సరే కాస్సేపు మాట్లాడే అవకాశం యిస్తారా? అంటే — వారి జీవితాల్ని నాశనంచేసే పరిస్థితుల్నీ, సంఘంలోని కుళ్ళునీ—మచ్చుకి తెలుసుకోవాలని వుంది. ఒకస్త్రీగా ఈ సత్యాన్ని తెలుసుకోగోరుతున్నాను నేను తెలుసుకున్నది మటుకి — ఈ గేటుదాటి పైకిపోనివ్వనని మాట యిస్తాను"

సుజాత ఆశగా తనవంక చూసింది.

"అయామ్ సారీ! ఇది అసాధ్యం .... మా సంస్థ నియమాలకి విరుద్ధం."

అంటూ తల విదిలించాడు అతను

సుజాత సాలోచనగా లేచినిలబడింది. అతను తిరిగి పత్రిక చేతిలోకి తీసుకున్నాడు తలుపు దాటుతున్న సుజాతని మౌనంగా చూశాడు.

"ఆగండి!" అంటూ లేచి నిలబడ్డాడు.

"మీ ప్రత్యేకం ఈ అవకాశం ఇస్తున్నాను. మా సంస్థలో యిచ్చే శిక్షణ అన్నిటిలో ప్రథమంగా నిలబడుతున్న ఓ అమ్మాయిని చూపిస్తాము. ఆమెని ఏ విధంగా మాటాడిస్తారో మీ మీద ఆధారపడివుంది. కానీ మిమ్మల్నిపూర్తిగా విశ్వసిస్తున్నాను సుమండీ!"

సుజాత ముఖం కృతజ్ఞతతో విప్పారింది.

బంట్రోతు దారి చూపగా, వరండా మీదుగా, లోపలికి వెళ్ళింది.

• • •

చాలా చిన్నగది అది ఒక మూలగా మంచం, కూజా, గ్లాసూ, పచ్చ



ఇంటికివచ్చిన చుట్టం : ఏమిటండీ బావగారూ! మీ రీ ఇంట్లో ఎలా ఉండగలుగుతున్నారూ రాత్రిళ్లు ఎలా నిద్రపోగలుగుతున్నారు. ఒక పక్క లారీల ధ్వని. మరో పక్క ఖాళీపీపాల దిగుమతి, మరోపక్క చేపల బజారు. ఇవన్నీ చాలవో అన్నట్లు గోడనానుకుని ట్రాక్టర్ల బాగుచేత నామటుకు నేను మరోక్షణం ఇక్కడుంటే నిజంగా పిచ్చెక్కుతుంది.

ఇంటి ఆసామి: ఏమీ పిచ్చెక్కదు...నాకూ మొదట్లో కొంచెం ఇబ్బంది కలిగిన మాట వాస్తవమే కాని ఇప్పుడు పూర్తిగా అలవాటయింది నాకు. ఇప్పుడా చప్పుళ్లు లేకపోతే బొత్తిగా నిద్రపట్టటం లేదు. ఖర్మం చాలక మా వూరు వెళతానా అక్కడ బొత్తిగా నిద్రపట్టదు. అప్పుడు మా ఆవిడను పిలిచి ఒక పాట పాడమంటాను. ఆవిడ పాట మొదలెట్టగానే నాకు నిద్ర పట్టేస్తుంది.

రంగు దళసరి పరదాలు — సుజాత గదిలో ప్రవేశించిన అయిదు నిముషాలకి గాజుల చప్పుడయింది.

"గంగులూ! నువ్వా?"

సుజాత తనకి తెలియకుండానే అరిచింది.

నీలం గళ్ళచీర, నల్లరవిక. మెడలో ప్లాస్టిక్కు దండా అదురుతున్న నల్లని కాటుక కళ్ళు పట్టుమని, ఇరవై ఏళ్ళన్నా నిండని ఆ పిల్ల. సుజాత వాక్కురాక బెదిరిపోతూ చూసింది కళ్ళు ఒణుకుతున్నాయి శరీరం అదుపులో పెట్టుకోలేక, చప్పున సుజాతచేతులు పట్టుకుంది.

"మీరు ఇక్కడికెలా? .... ఎవరు చెప్పారు? నేను మీతో రాను ఇంక .... రాను .."

గంగులు బావురుమంది.

సుజాత అనునయంగా, ఆ పిల్ల తల నిమిరింది. "పిచ్చిపిల్లా! ఎంత పని చేశావ్! నాతో ఒక్కమాట చెప్పకూడదూ? అంత ప్రేమగా చూసుకున్న నిన్ను వీధిపాలు చేస్తానా?"

సుజాత కళ్ళు తడి అయాయి.

"చెప్పు! ఇప్పుడుచెప్పు! ఎవరా దౌర్భాగ్యుడు? అసలు ఇదంతా ఎలా జరిగింది? కారు డ్రైవరయితేనేం. నీ కిష్టమైతే యిచ్చి పెళ్ళిచేయనా? నేను ఊళ్ళో లేకుండాచూసి అసలెందుకు పారిపోయావ్?"

సుజాత గంగులు ముఖంలోకి గుచ్చి గుచ్చి చూస్తోంది. గంగులు మటుకు బిత్తరపోయినట్లు కూర్చునివుంది నోరు మెదపలేదు తల వొంచేసుకుంది.

"చూడు గంగులూ! నీకు బాధగా వుంటే చెప్పొద్దులే!"

సుజాత మనసెలాగో వుంది. గంగులు తలెత్తింది. "నన్ను తల్లిలా పెంచారు. కూడూ గుడ్డా యిచ్చి ఆదరించారు మీకీ విషయం చెప్పి ఎలా బ్రతగలను? ఎవర్నయితే ఈ జీవితంలో మరి కలవకూడదనుకున్నానో, వాళ్ళే ఎదురైతే ఏం చేయటం? మరిచి పోదామనుకున్న ఈ విషయం ఇవాళ చెప్పక తప్పదా?" గంగులు తనలో తనే వెక్కుళ్ళతో, అనుకుంటూంది,

సుజాత ఆలోచిస్తూంది.

"వినండమ్మా! ఏముంది కానీ ఏం బాగుంటాయి మా కథలు. విని జాలి పడతారు. మమ్మల్ని వూరికి దూరంగా యిళ్ళల్లో దాస్తారు మా పిల్లల్ని రహస్యంగా పంచిపెడతారు. కానీ ఎవరికి కావాలి మేము? ఎవరు గౌరవిస్తారు మమ్మల్ని? ద్రోహంచేసిన బాబులా? ఉహూ....వాళ్ళకి పేమంటే భయం పోనీ మిగతావాళ్ళు? మనిషిగా మళ్ళీమమ్మల్ని వాళ్ళల్లో కలుపుకుంటారా? పక్కన చోటు యిస్తారా?"

ఇప్పుడు గంగులు కళ్ళల్లో నీళ్ళు లేవు. ముఖం ప్రశాంతంగా వుంది ఆ పిల్లని చూస్తుంటే, సుజాతకేదో దడగా


With the best compliments of:

★

Grams: TOURISTHOM

SREE SHAKTI SCRAPS

DEALERS IN IRON & GENERAL SCRAPS

★

108 A. Walker Town,

SECUNDERABAD.

Phones:

Office: 74202 Scrap Godown 77685 – Resi. 75923



వుంది. గంగులు ప్రారంభించింది.

"దిక్కూ మొక్కూలేని నాకు మీ నాయన పీటయిచ్చారు. నా పదోఏట, మీరు పెళ్ళయి కాపురానికి వెళుతుంటే, కూడా వచ్చాను. పని మనిషిగాకాదు — తోడుగా. మీ సంసారం పెరిగి, బాధ్యతలు పెరుగుతున్నకొద్దీ, నా అవసరమూ పెరుగుతూ వచ్చింది మీరిచ్చిన అన్నమూ, బట్టలూ, ఆ యిల్లూ చూసి, మురిసిపోతూ — జీవితాంతము అలాగే చల్లగా గడిచిపోవాలని కోరుకునేదాన్ని. ఎన్నడైనా మీకు కోపంవచ్చి కసురుకున్నా, మీ పుట్టింటినుంచి పిలుపు వచ్చినా, మీ యిల్లు వదలాలని నాకు అనిపించేదికాదు. అంత కాపీనంగా వుండేది మీ పీటఅంటే!

అది మీరు బెజవాడ వెళ్ళినరోజు రాత్రి, ఇల్లంతా చీకటిగా, భయంగా వుంది. తోటమాలి గేటుదగ్గిరే పడుకున్నాడు. అర్థరాత్రి తలుపు చప్పుడైంది. దీపంవేసి, ముందు కిటికీలోంచి బైటికి చూశాను,

వాన పడుతున్నట్లుంది. అయ్యగారు తడుస్తూ బైట నిలబడివున్నారు. ఆదరా, బాదరా తలుపు తెరిచాను. ఇంత అన్నం వుడకేసి, ఆయన బాగా అలిసినట్లు వున్నారు. అన్నం వొద్దంటూ పడుకున్నారు కాస్సేపటికి. ధర్మామీటరు పట్టమ్మని కేకవేశారు. కాసిని మంచినీళ్ళు కూడా తెమ్మన్నారు గ్లాసు అందుకుంటూ ఆయన నా వొంక కొత్తగా చూశారు.

"అమ్మాయ్ నీకిప్పుడెన్నేళ్ళు అనడిగారు.

"పదిహేను." అన్నాను, వెళ్ళిపోతూ.

"ఇలా చూడు! నా తల కొంచెం పట్టు!" అన్నారు, కళ్ళు మూసుకుంటూ.

నాకు చాలా భయంవేసింది. అసలు వ్యాపారం అంటూ వూళ్ళు తిరిగే అయ్యగారు — యింట వున్నప్పుడుకూడా నేను ఆయన ఎదట పడేదాన్నికాను. ఆయన పనులయినా చేసి ఎరగను. వంటింట్లో మీకు సహాయమేమిటో, పిల్లల్ని ఆడించటం ఏమిటో — అదే నా ప్రపంచం. అటువంటిది అయ్యగారావేళ అలా పిలిచేసరికి, చాలా కొత్త, భయం అనిపించింది.

కానీ చేసేదేమీలేక. నేలమీద కూలపడుతూ, ఆయన తలమీద చెయ్యివేశాను ఆయన చటుక్కునలేచి, నన్ను లేవనెత్తారు.

అర్ధరాత్రి చుట్టూ భోరునవాన నేను గట్టిగా అరిచినా ఆదుకునే దిక్కులేదు. అజ్ఞానం, భయం, దిగులు నన్ను చుట్టుముడుతున్నాయి. కానీ ఏదో ప్రమాదం జరగబోతోందని గ్రహించాను. ఏడ్చాను బ్రతిమాలాను మొత్తుకున్నాను. చచ్చిపోతానన్నాను,

కానీ ఆయన పట్టు విడులేదు. ఆయన కళ్ళు ఎర్రబారాయి తన మాటకి తిరుగులేదన్నారు మాటవింటే, అందలం ఎక్కిస్తానన్నారు. లేదా....ఆ పరిస్థితిలో ఓ ఆడపిల్ల ఎంత నిస్సహాయం కాగలదో. అంతా అయిపోయాను. ఆ రోజుతోనే ఆ యింటికి నాకూ ఋణం తీరిపోయింది.

రంగన్న నా జీవితంలో ప్రవేశించింది అప్పుడే. అతని సాయంవల్లనే ఇక్కడికి చేరాను. డ్రైవరు రంగన్నతో నేను లేచిపోయానని, లోకం ఆడిపోసుకోక మరేం చేస్తుంది!

మీ మటుకు మీరు ఆ క్షణంలో నన్ను నమ్మేవారా? బాబుగారితో ఘర్షణపడి, యిల్లు, సంసారం వదులుకునేవారా? నన్నే నిందించేవారు, గర్భిచ్చి. దొంగతనంగా నన్ను వదిలించుకునేవారు అంతెందుకు? నా కడుపున పట్టినది ఎవరిబిడ్డో బాబుగారు ఒప్పుకుంటారా? రంగన్న పేదవాడయినా అతని మనసు పేదదికాదని ఎందరికి తెలుసు? పెద్దవాళ్ళ తప్పులు పెద్దవిగానే వుంటాయని ఎవరు నమ్ముతారు?"

గంగులు కళ్ళు చింతనిప్పుల్లా మెరుస్తున్నాయి.

• • •

సుజాత కాళ్ళకింద భూమి కదులుతోంది. ఆమె కళ్ళల్లో జాలి భయం కింద మారింది చేతిలో కాయితాలు జారిపోయాయి కాళ్ళు గుమ్మం వైపు పరుగుతీశాయి.

"జాగ్రత్తగా వెళ్ళిరండమ్మా! జయపూర్ అదీ చూపేందుకు మళ్ళీ ఎప్పుడొస్తారు!"

రంగమ్మ వెనకనుంచి కేక వేస్తోంది.

"జీపు, త్వరగా పోనియ్!" అంటూ ఎక్కి కూర్చుంది, సుజాత.

దుమ్ము రేపుకుంటూ జీపు కదిలిపోయింది ★

---



ఓ బాలల పోటీకి నిర్ణయించిన విషయం: ఓ కుర్రాడు: "మా నాన్న నాకెన్నడూ చేయనంత మంచిపని ఏమిటంటే" అనబోయేసరికి మరో కుర్రాడు అందుకున్నాట్ట: "ఆయన మా అమ్మను పెళ్ళాడాట్ట!"